మారిపోయింది! ఎన్నో మార్పులు జరిగాయి! అందులో నీ కొడుకు చేసిన మార్పుయిది! యిది సమాజం మార్పుకాదు? మనిషిమార్పు మనిషే సమాజం! మనిషిమార్పే సమాజం మార్పు! కాని యిది సమాజానికి అంటకడతారు! యీ చక్రం తిరుగుతూనే వుంటింది! నీలాంటివాళ్ళు చివర్లోగాని నిజాన్ని గుర్తించలేరు! నీలో పశ్చాత్తాపానికిమించి పరిష్కారం యీ సమస్యకు లేదు!" సావిత్రిని ఊరడిస్తున్నట్లుగా లోలోపల మదనపడుతోంది శేఖరం మనసు."

వర్తమానంలో గతం స్పందన ఇద్దరి మధ్యా నిశ్శబ్ధత.

"ఒక మనసు పరిపక్షాన్ని కోరుతూ మదన పడుతోంది!"

"వేరొక మనసు పశ్చాత్తాపంతో గురితపిస్తోంది!"

—o—

# మనసుపడ్డవేళ!

- కె. గోదావరిశర్మ.

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాను. ఆలోచనలకి కాళ్ళకీ కూడా హఠాత్తుగా బ్రేక్ పడింది. రోడ్డుమీద త్రినాధరావుని చూడగానే అతడు నన్ను చూడలేదు. పలకరించాలా వద్దా? గుండె దడ దడ లాడింది. చాలా రోజులైంది మాట్లాడి, ఒకే ఊళ్లో ఉంటున్నా.

సాహసం నా స్వభావానికి సహజం కనక, వెనక్కితిరిగి రోడ్ క్రాస్‌చేసి వెళ్లి పలకరించాను. ఆశ్చర్యంగా, ఆనందంగా పలకరించాడు. "ఊళ్లోనేఉన్నారా, ఇన్నాళ్లూ" అన్నాడు.

తర్వాత మామూలు విషయాలు ఏవో దొర్లాయి. "ఇలా రోడ్డు మీద నిలబడి ఎందుకు

మాట్లాడుకోవడం? మా ఇంటికిరండి. అన్నట్టు, ఇల్లుమార్చేశాం, ఈమధ్య, ఇక్కడే. టెన్ మినిట్స్ వాక్". అన్నాడు త్రినాధరావు.

నేను సందేహించాను. "రమ్మంటారా" అన్నాను. మొహ మాటంగా.

"రండి మా చెల్లెలూ ఇక్కడే ఉంది ప్రస్తుతం" కాజువల్ గా అన్నాడు.

నాగుండె ఒక్కక్షణం ఆగింది. సరస్వతి ఇక్కడే ఉందా? అయితే వెళ్లాలి. వెళితే, అమ్మో, ఏం జరుగు తుందో! ఏమైనా జరగనీ, వెళ్లాలి. సంశయాన్ని సాహసం జయించిం ది, మళ్లీ. "పదండి" అన్నాను.

ఏమంటుంది సరస్వతి నన్ను చూసి? పెళ్ళయిందేమో! త్రినాధ రావుని అడగొచ్చు, కాని అడగలేదు. వెళ్ళి చూస్తాంకదా! నా మీద ఇంకా కోపం పోలేదేమో! అసలు పోవడానికి కోపం ఉందా, నా మీద? ప్రేమ ప్రేమగానేఉందా? సపోజ్, సరస్వతి కింకా పెళ్ళి కాలేదనుకో.... మళ్ళీ ఆఫర్ వచ్చిందనుకో.... ఏం చెప్పా లి? ఒప్పేసుకుంటే? మళ్ళీ గుండె దడ దడ. సరస్వతి చేసుకుంటే బాగుంటుంది. కాని.... కాని....

రెండేళ్ల క్రితం ఓ కామన్ ఫ్రెండ్ త్రినాధరావుని నాకు పరి చయం చేసాడు ఆ పరిచయం పెరిగి నేను తరచుగా వాళ్లింటికి వెళుతుండేవాడిని. అతడి చెల్లెల్ని ఇంట్లోనే కాక బయటకూడా పలకరించడం ప్రారంభించాను. క్రమంగా కేవలం పలకరింపులేతప్ప పులకరింతలు లేవు. ఎందుకంటే అప్పటికి నాకు పెళ్లికన్న ముఖ్యమైన విషయాలు మరికొన్ని ఉన్నాయి. నా చదువు పూర్తికాకపోవడం, మా నాన్నగారి అస్వస్థతలాంటివి. మరొక కారణం ఉంది. నాకు నచ్చిన అమ్మా యిని చేసుకోవడానికి నాకు ధైర్యం ఉన్నా, మా తల్లిదండ్రుల్ని అందుకు నేను సిద్ధం చెయ్యలేదు. వాళ్ళప్రమేయం లేకుండా నా జీవిత

భాగస్వామిని నేనే ఎన్నుకోవడం వాళ్ళకి షాక్‌లా గా తగలొచ్చు. అలా జరగకుండా వాళ్ళని క్రమంగా దీనిని తట్టుకు నేటట్టు తయారు చెయ్యాలి. కాని దీనికి కొంత సమయం పడుతుంది.

అందుకే త్రినాధరావు, అతని భార్య. సరస్వతిని నాకు ప్రపోజ్ చేసినప్పుడు నేను వెంటనే ఔననలేక పోయాను. అలా నన్ను అడగడం సరస్వతి కోరికమీదనేనట. కాని మా మధ్య కొద్దిపాటి పరిచయమే తప్ప మామధ్య గాఢమైన ప్రేమానుబంధం ఏమీలేదు. నేను పెళ్ళికి సిద్ధంగా లేను. కొంతకాలం ఆగమనవచ్చు కాని, ఈలోపల ఏం జరుగుతుందో! ఇంతకన్న అన్నివిధాలా మంచి సంబంధం ఏదైనాతగలవచ్చు. తొందపడి ఎందుకు కమిట్ అవాలి? అలా అని సరస్వతి ఎందులోనూ తక్కువ అని కాదు. ఆ పిల్లకి ఏ లోపమూ లేదు. కాని "ఏ లోపమూ లేని అమ్మాయిలు ఎందరోవుంటారు. ఈ సరస్వతినే ఎందుకు చేసుకోవాలి? అనే మొండితనం దురదృష్టవశాత్తు అప్పుడు నాలో ప్రవేశించింది.

అయితే ఈ విషయాలన్నీ అప్పుడు వాళ్లతో చెప్పే అవకాశం లేదు. అప్పటికి తప్పించుకోవడానికి కాదనడం ఒక్కటే మార్గమనిపించింది కారణాలేవీ చెప్పకుండానే క్షమించమన్నాను. ఎందుకో సరస్వతి నాకు బాగా సూట్ అవదనిపిస్తూందని అబద్ధంకూడా ఆడేశాను.

తర్వాత సరస్వతిని చేసుకోనందుకు విచారించిన రోజులు ఎన్నో ఉన్నాయి. అంతకన్న అందమైన అమ్మాయిలు ఎందరోన్ని చూసాను. కాని, తొలి ప్రేమలో బలముందన్న సంగతి నాకు ముందు తెలియదు. మేమిద్దరం ఒకరినొకరు పూర్తిగా అర్ధంచేసుకోకపోయినా, ఒకరంటే ఒకరికి అభిమానమున్న సంగతి నిస్సందేహం. ఆ అమ్మాయిని చూడడం మానేశాక ఆమె మాటల్లోను, ప్రవర్తనలోనూ నాపై చూపించిన

అభిమానం గుర్తుకొస్తూ ఉండేది. "గతము తలచివగచేకన్న సౌఖ్యమే లేదు" అన్న వాక్యం నన్ను ఓదార్చింది. "అలా జరిగివుంటే ఎలా ఉండి ఉండే" దన్న నిష్ప్రయోజనమైన ఆలోచనలతో ఎన్నో ఒంటరి రాత్రులు గడిపాను. మళ్ళీ ఒక్కసారి సరస్వతిని చూడాలనే పిచ్చికోరికని బలవంతంగా అపుకున్నాను. చేజారినదానికై వగచి ప్రయోజనం లేదు. మళ్ళీ వెళ్ళడానికి మొహం చెల్లదు.

"వచ్చేశాం సార్! ఇదే ఇల్లు. ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" త్రినాధరావు మాటలతో జ్ఞాపకాల్లోంచి బయటకొచ్చాను.

"ఊహుఁ, ఏంలేదు" మెట్లెక్కుతుంటే మళ్ళీ గుర్తొచ్చింది— అసలు సమస్య సంగతి ఆలోచించనేలేదు. ఇప్పుడు మళ్ళీ ఆ ప్రపోజల్ వస్తే ఒప్పుకోవాలా, వద్దా? పూర్వం ఉన్న ఆటంకాలు దాదాపు ఇప్పుడేవీలేవు. నా చదువు పూర్తయి ఇక్కడే ప్రాక్టీస్ పెట్టాను. మా నాన్నగారి ఆరోగ్యమూ కుదుటపడింది. నా పెళ్ళి ప్రస్తావన వచ్చినపుడల్లా తొందర లేదంటూనే నా అభిప్రాయాలు, ఉద్దేశాలు, ఈ రోజుల్లో శాస్త్రోక్త వివాహాల్లోని కష్టనష్టాలగురించీ లెక్చర్లిస్తూనే ఉన్నాను. వాళ్ళు నాతో పూర్తిగా ఏకీభవిస్తున్నారని కాదుగాని, పూర్వంకన్న నయం. ఇప్పుడు నేనేదైనా చేస్తే, "వీడు ఇలాంటిదేదో చేస్తాడని అనుకుంటూనే ఉన్నాం" అనుకుంటారుగాని షాక్ అనరు. అందుచేత పరవాలేదు. మరి నామాట? నేను సిద్ధమేనా? ఇంతకీ వాళ్ళు అడిగితేకద! అసలు సరస్వతికి పెళ్లయిపోయి ఉంటే సమస్యేలేదు. గుండెలమీంచి ఓ బరువు దించినట్టు అవుతుంది.

యాంత్రికంగా కుర్చీలో కూర్చుని గదిలో వస్తువులకేసి పరధ్యానంగా చూస్తూ ఆలోచిస్తున్నాను. నేను వచ్చానని చెప్పడానికి లోపలికి వెళ్ళిన త్రినాధరావు సరస్వతితో సహా తిరిగొచ్చాడు.

“నమస్తే? ఇన్నాళ్లకి గొర్తొ మెట్లుదిగుతూ నన్ను నేను
చ్చామన్నమాట!” అంది సరస్వతి, ప్రశ్నించుకున్నాను. “స మ స్య
నవ్వుతూ. మనిషి నిండుగావుంది. పరిస్కారం అయిందా? అయితే
ఏడోనెలో ఎనిమిదోనెలో నడుస్తూంది గుండె తేలికపడడానికి బదులు ఇంత
కాబోలు. కొంత సేపు కూర్చుని బరువెక్కిందేం?”
వస్తానని చెప్పి వచ్చేశాను. నాకు జవాబు తెలియలేదు.

—O—


*Please visit to:*

**SRI SATYANARAYANA PRINTERS**

***PRINTING, BINDING, RUBBER STAMP MAKING***
***AND STATIONERY SUPPLIERS***

Main Road, **GOPALAPATNAM.**

**Visakhapatnam-27.**

OUR BUSINESS IS SATISFY TO CUSTOMERS

*Our Speciality is All Type of :*

**CINEMA TICKETS**